

# మా 'సూపర్నెంట్' పద్మం.



35 సంవత్సరాల ఉద్యోగ జీవితం నుండి 'సూపరింటెండెంట్ ' అనే పదం అంటే చాలా ఇష్టం.  ఎందుకంటే కార్యాలయాధిపతికి వెన్నుదన్నుగా కార్యాలయం మొత్తాన్ని సూపర్వైజ్ చేసే సమున్నత హోదా, కార్యాలయాధిపతి తరువాతి స్థానం వారిదే అన్న భావన వల్ల కాబోలు..

కలం బలం ఉన్న వారిని, కండబలం ఉన్న వారిని(నోటిమాటలు), ఏమీ లేని వారిని దాదాపు వంద మందిని చూసి ఉంటాను, కానీ మా 'పద్మ'కు ఉన్నటువంటి ఓర్పును మాత్రం చూసి తీరాల్సిందే. అర్ధరాత్రి లేదు.. అపరాత్రి లేదు.. ఆడపిల్ల కదా, ఏ రోజైనా పర్మిషన్ అడుగుతుందేమోనని దాదాపు 60 రోజులుగా ఎదురు చూస్తూనే ఉన్నా, ఒక్కరోజు కూడా అడగలేదు. 'ఆఫీసర్ అన్నవాడు డ్యూటీకి మొదటివాడు చివరివాడు తానే అవ్వాలి' అన్నది నా పాలసీ, కానీ ఈమె దగ్గర  ఓటమిని అంగీకరించక తప్పడం లేదు.

కలెక్టర్ వారి దగ్గర ఫైల్స్ క్లియర్ చేసుకోవడానికి ఒక్కోసారి రాత్రి 10 గంటల వరకు తను కూడా ఉండడం గ్రేట్. ఆ సమయంలో సైతం 'సెవెన్ రోడ్ జంక్షన్ దగ్గర వదిలేయండి సార్, మా ఆయన వస్తారు'.. ఎక్కడ ఆయన? ఆయనైనా ఎన్నిసార్లని రాగలరు?? ఆటోలో వెళ్లే ఆలోచన ఉన్నట్టు గమనించి, పర్లేదమ్మా, ఇంటి దగ్గర దిగబెడతాంలే అని దించడం తప్ప, ఇంకెలా రుణం తీర్చుకోగలం? అసలెప్పుడైనా 8 గంటల లోపు ఆఫీసు నుంచి బయలుదేరావమ్మా!!

అనేక పనుల వత్తిడివల్ల రేపు వెళ్దాం అమ్మ, అని నేనంటే, ఈరోజు కలెక్టర్ గారి సంతకం అయిపోతే, కోర్టుకి కాస్త ముందుగా ఫైల్ రెడీ చేసుకోవచ్చు అని అధికారి బాధ్యతను ఆమె భుజంపై వేసుకోవడం హాట్సాఫ్.. గత తరంలో ఎల్డిసి నుండి యుడిసి అవ్వాలంటే కనీసం 20 సంవత్సరాలు పట్టేది. అందుకేనేమో పట్టున్నవారు, పరుగులెట్టేవారు ఎక్కువగా కనపడేవారు. ఇప్పటి తరంలో తన లాంటి వారు అరుదే.

కోర్టు పనికి  విజయవాడ నేనే వెళ్లి వస్తా సార్.. అంటూ బాధ్యత వహించి అక్కడ ఫ్యామిలీ ఉన్నట్లుగా మూడు రోజులు ఉండి ఫైల్  క్లియర్ చేసుకొని వచ్చిన సందర్భాన్ని ఎలా మరువగలను తల్లీ! మూడు రోజుల ఖర్చు ఎవరిస్తారమ్మా?

కాసే చెట్టుపైకి రాళ్లు విసిరే నైజం గల వ్యక్తుల కువిమర్శలు తప్ప, ఆరోగ్యం పక్కన పెట్టి, చేతి చమురు వదిలించుకునే సందర్భాలు బయటి వారికి ఎలా తెలుస్తాయి?  చెప్పే అవసరం కూడా లేదు.  'ప్రతి నిమిషం' పనిచేసే నీలాంటి వారి నుండి ఇంకా నేర్చుకోవాల్సింది మిగిలిపోయిందనిపిస్తూ ఉంటుందమ్మా...

ఒక కంట్రోలింగ్ అధికారిగా నీకేం ఇవ్వగలను? ఎప్పుడో స్వాతంత్ర దినోత్సవం నాడో, రిపబ్లిక్ దినోత్సవం నాడో నా తరపున మువ్వన్నెలజెండా ఎగరవేసే అవకాశం తప్ప. నీకు అధికారిగా కన్నా, నీతో కలిసి పనిచేశానని చెప్పటానికే సంతోషపడతాను.

శుభాశీస్సులు...

-డా. తిరుమల చైతన్య,